e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 20-05-2026 సంపుటి : 1 సంచిక :329 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# ఆ శునకాల కారుణ్య మరణానికి అనుమతి

జనసమ్మర్ద ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టుకు పలు పిటిషన్లు దాఖలయ్యాయి.



## ఏడాది వ్యవధిలో రెండోసారి.. భారత్‌కు రానున్న పుతిన్

- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాది సెప్టెంబరులో భారత పర్యటనకు రానున్నారు.
- క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉషకొవ్ ఈ విషయాన్ని వెల్లడించారు.
- 2026 ఏడాదికి బ్రిక్స్ చైర్మన్‌గా భారత్ వ్యవహరిస్తోంది.



## ఏడాది చివరికి గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు పూర్తికావాలి




'మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఏడాది చివరికి వీటిని పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలి' అని పెట్టుబడులు, మౌలికవసతులు, ఆర్అండ్‌బీ శాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన సమీక్షించారు.

# తీరం మనదే.. వేటా మనదే.. రాజీలేదు

## వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం.

### చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం.







"తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరికోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కావలిలో 'మత్స్యకారుల సేవ' కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం మాట్లాడారు."మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది.

# తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోంది



దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ముందుందు చాలా కష్టకాలం రానుందని చెప్పిన ఆయన.. చాలా సంవత్సరాలుగా చూడని తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోందన్నారు. అదానీ, అంబానీ వంటి వారిపై ఇది ఎటువంటి ప్రభావం చూపదని.. దేశ యువత, రైతులు, చిన్న వ్యాపారులపైనే తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు.

# తహశీల్దార్లకు ప్రమోషన్లు ఇవ్వండి: మంత్రి పొంగులేటిని కోరిన ట్రెసా



రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా తహశీల్దార్లుగా పని చేస్తున్న వారికి డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. చాలా కాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే చర్చించి ప్రమోషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో ట్రెసా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి, శ్రీనివాస్, దేశ్య, వాణి, నాగమణి, నిజామాబాద్ అధ్యక్షులు రమన్‌రెడ్డి, తహశీల్దార్లు రవీందర్, కనకయ్య, సదానందం, కుమార్, విజయ్‌సాగర్, ఇమ్రాన్ ఉన్నారు

- రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా తహశీల్దార్లుగా పని చేస్తున్న వారికి డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.
- తహశీల్దార్లకు ప్రమోషన్లు ఇవ్వండి: మంత్రి పొంగులేటిని కోరిన ట్రెసా
- మంగళవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

## ఏసీబీ అదుపులో జలమండలి జీఎం కుమార్



ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జలమండలి జీఎం కుమార్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనకు సంబంధించి భారీగా ఆస్తులు గుర్తించారు. కుమార్ నివాసంతోపాటు మరో 8 చోట్ల ఏసీబీ దాడులు చేసింది.

### నూతన ఈహెచ్‌ఎస్‌కు ఉద్యోగుల వివరాలు సేకరించాలి.. ప్రభుత్వం ఆదేశం

- నూతన ఈహెచ్‌ఎస్ కోసం ఉద్యోగుల వివరాలు సేకరించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.





ఉద్యోగులు, పింఛనర్ల వివరాలు పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని వివిధ విభాగాలను ఆర్థిక శాఖ ఆదేశించింది. ఈనెల 31 నాటికి వివరాలు అప్‌డేట్ చేయాలని సూచించింది. జూన్ 2న ఉద్యోగులు, పింఛనర్లకు హెల్త్‌కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈహెచ్‌ఎస్ వివరాల సేకరణకు ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేస్తాం



## పాలమూరు-రంగారెడ్డిని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది



# యూరియా పంపిణీకి ప్రత్యేక కార్డుల విధానం

- ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించాలి
- ఖరీఫ్ సన్నద్ధతపై సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు
- సమావేశంలో వ్యవసాయశాఖ ఎక్స్ అఫీఈషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా యూరియా పంపిణీ చేయడంలో భాగంగా ప్రత్యేక కార్డుల విధానం అమలు చేయనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్డుల ద్వారా రైతులు తమ అవసరానికి అనుగుణంగా ఎరువులు పొందే అవకాశం కల్పిస్తామని చెప్పారు.



# దళిత నేత మురా సత్తిబాబుపై జరిగిన దాడి

**– నిందితుడు పాఠంశెట్టి సూర్యచంద్రను తక్షణమే అరెస్టు చేయాలని**
**– దళిత సంఘాలు డిమాండ్**

గాయత్రి వార్తలు

జగ్గంపేట నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠంశెట్టి సూర్యచంద్ర దళిత నేత మురా సత్తిబాబుపై చేసిన అమానుష దాడిని, కులం పేరుతో దూషించిన ఘటనను పూర్తిగా ఖండిస్తున్నాం.

**ఘటన వివరాలు:**

లోకేష్ పర్యటన ప్రచారం నిర్వహిస్తున్న మురా సత్తిబాబుపై సూర్యచంద్ర కక్షపూరితంగా దాడి చేశాడు. చెప్పుతో కొట్టి, కులం పేరుతో బహిరంగంగా దూషించడం అగ్రకుల అహంకారానికి పరాకాష్ట. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకం.

**మా ప్రధాన డిమాండ్లు:**



1. తక్షణ అరెస్టు: నిందితుడు పాఠంశెట్టి సూర్యచంద్రను 24 గంటల్లో అరెస్టు చేయాలి. 2. చట్టపరమైన చర్యలు:

– ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) సవరణ చట్టం 2015 – సెక్షన్ 3(1)(ఆర్), 3(1)(ఎస్) కింద కేసు నమోదు చేయాలి. కులం పేరుతో దూషించడం, బహిరంగంగా అవమానించడం నాన్-బెయిలబుల్ నేరం. – భారత శిక్షా స్మృతి సెక్షన్ 323, 355, 506లి – స్వచ్ఛందంగా గాయపరచడం, అవమానించే ఉద్దేశంతో దాడి, నేరపూరిత బెదిరింపు కింద కేసులు పెట్టాలి. – నిందితుడికి ముందస్తు బెయిల్ రాకుండా చూడాలి. ఈ చట్టం కింద బెయిల్ చాలా కఠినం. 3. బాధితుడికి రక్షణ మురా సత్తిబాబుకు పోలీసు రక్షణ కల్పించి, చట్ట ప్రకారం నష్టపరిహారం అందేలా చూడాలి. ఈరోజు జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో మీడియా సమావేశం అనంతరం, దళిత నేతలు జగ్గంపేట మెయిన్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావుకు వినతిపత్రం అందజేశారు. హెచ్చరిక48 గంటల్లో నిందితుడిని అరెస్టు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు రోడ్లపైకి వస్తాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే దానికి పోలీసు యంత్రాంగమే బాధ్యత వహించాలి. ఈ కార్యక్రమంలో దళిత నేతలు ధారా యేసురత్నం, గుడాల రాంబాబు, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, ఈది అశోక్, మోర్తా చిట్టిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటరమణ, చంద్రశేఖర్, రాష్ట్ర డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, శుభకర్, హరీష్, నాగరాజు, వెంకన్న, పాపారావు, స్వామి, నాని బాబు, కృష్ణ, నూకరాజు, ఏసుబాబు, రమేష్, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు అందరం తోడ్పడాలి

**– ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, మే 19, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



కాలుష్య నివారణ, ఇంధన పొదుపు లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపునకు తాను సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మంగళవారం తన నియోజకవర్గ పర్యటనలో కార్లను పక్కన పెట్టి ద్విచక్ర వాహనంపై క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. ఇంధన సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్ తరాలకు ఇంధన సంక్షోభం రాకుండా ఉండాలంటే ప్రజలు వారంలో కనీసం ఒక్కసారైనా కార్లకు బదులుగా బైక్, సైకిల్ లేదా ప్రజా రవాణాను వినియోగించాలని ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కాలుష్య నియంత్రణకు చిన్నచిన్న మార్పులే పెద్ద ఫలితాలు ఇస్తాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

# వైఎస్ షర్మిళ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మిడి వెంకటరావు

**– వెంటనే ప్రత్తిపాడు కాంగ్రెస్ ఇంచార్జిగా ఉమ్మిడి వెంకట్రావు నియామకం**

గాయత్రి వార్తలు

మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఉమ్మిడి వెంకట్రావు, ఊటాశ్రీను, రామకుర్తి సూర్యనారాయణ, యనుమల రాజా, దొంతంశెట్టి చంద్రశేఖర్, గూనాపు శ్రీనివాస్, యనుమల కిరణ్, ఈపీ రమణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మిడి వెంకట్రావు 2019లో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఉమ్మిడి వెంకట్రావును ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమించినట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఈ నియామకాన్ని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కాంగ్రెస్ కమిటీ కమిటీ అధ్యక్షుడు ఎంఎం పల్లంరాజు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు (చిట్టిబాబు) సమక్షంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జి గణేష్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ పాలక్ వర్మ, పార్లమెంట్ ఇంచార్జి మల్లెపూడి రాంబాబు, పెద్దాపురం ఇంచార్జి మలకల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ



కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్థానిక మీడియాకు తెలిపారు.

# దళితుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి, మే 19, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి మండలం ఊరందూరు పంచాయతీ హరిజనవాడలోని దళిత గ్రామాల్లో పర్యటించి, దళిత కుటుంబాలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు సాగిన జగన్ మోహన్ రెడ్డి పాలన దళితుల చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందన్నారు. దళిత సంక్షేమ పథకాలను రద్దు చేయడం, సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించడం ద్వారా గత ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వ వేధింపులను ఎదుర్కొని నిలబడిన దళిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి అన్ని విధాలా న్యాయం చేసి, వారి సర్వతోముఖ అభివృద్ధికి బాధ్యతాయుతంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. దళిత వాడల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.

# దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన వైసీపీ పాలన

**– వీధి సుబ్రహ్మణ్యం సంస్మరణలో మండిపడ్డ ఎమ్మెల్యే కొండబాబు**

గాయత్రి వార్తలు

దళితుల మేనమామ అంటూ ప్రచారం చేసుకున్న వైసీపీ ప్రభుత్వం, వాస్తవానికి దళిత సమాజాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని, దళితుల సంక్షేమం పేరుతో వచ్చిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాల భవిష్యత్తును దెబ్బతీశారని, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన నిందితుడు అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోకుండా, నేరస్తుడిగా అభియోగాలు మోపుతున్న నిందితుడ్ని జగన్ రెడ్డి వెంటేసుకుని తిరుగుతున్నాడని, జగన్ రెడ్డి పాలనలో దళితులపై రెచ్చిపోయి దాడులకు దిగబడనారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్సీ చేతిలో హత్యకు గురై డోర్ డెలివరీ కాబడిన వీధి సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో రేచర్ల పేట, అంబేద్కర్ గ్లోబ్ సెంటర్ నందు నిర్వహించిన సంస్మరణం



కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి గత వైసిపి పాలనలో నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి దళితుల గొంతుకోసారని, జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం, దళిత డాక్టర్ సుధాకర్, హత్యలే ఉదాహరణని, జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని, దీంతో లక్షలాదిమంది దళిత సోదరులు కోట్లాది రూపాయల బ్యాంకు సబ్సిడీ లోన్లు కోల్పోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి చిన్న మాట్లాడుతూ స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, యువత ఆర్థిక స్థిరత్వానికి కీలకమైన పథకాలు వైసీపీ హయాంలో నిలిచిపోయాయని, గత వైసిపి ప్రభుత్వం దళిత సంక్షేమాన్ని కేవలం నినాదాలకే పరిమితం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి, రుణాలు, శిక్షణ కార్యక్రమాలకు మళ్లీ ఊతమిస్తున్నాయని, దళిత యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించే కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఎస్ సి సెల్ అధ్యక్షులు అంబటి సత్యనారాయణ (చిన్న), ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, సికోటి అప్పలకొండ, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, పోలిపల్లి జగన్, ఏడిద శ్రీను, బత్తిన ఉమా, పెదపూడి కుమార్, బొడ్డుపల్లి నాని, మూదే రాజబాబు, ముర్తండ నాగేశ్వరరావు, నాగేంద్ర కుమార్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

తిరుపతి, మే 19, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



తిరుమల శ్రీవారి దర్శనానంతరం వచ్చి తిరుగు ప్రయాణమవుతున్న కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి. కె శివకుమార్ ను తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టత, ముక్కంటి మహిమలను డీకే శివకుమార్‌కు వివరించారు. అనంతరం శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దివ్య తీర్థప్రసాదాలు, పవిత్ర చిత్రపటాన్ని ఆత్మీయంగా అందజేశారు. శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు, ఆశీస్సులు డీకే శివకుమార్‌కు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే వీడ్కోలు పలికారు.

# “డివిజన్ ల పునర్విభజనపై గుంటూరు మున్సిపల్ కమిషనర్ ని కలిసిన - బలసాని”

గాయత్రి వార్తలు



గుంటూరు నగరంలో గల, గుంటూరు మున్సిపల్ ఆఫీసు నందు, జిల్లా పార్టీ అధ్యక్షులు “శ్రీ అంబటి రాంబాబు” ఆధ్వర్యంలో, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిషనర్ “మయూర్ అశోక్” ని కలసి, డివిజన్ ల పునర్విభజనపై చర్చించి, డివిజన్ ల పెంపు ప్రక్రియలో భారీగా అవకతవకలు ఉన్నట్లు తెలిపి, తక్షణమే వాటిని గుర్తించి, వాటిపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని కోరిన, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ “శ్రీ బలసాని కిరణ్ కుమార్” . మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో, తూర్పు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీమతి షేక్ నూరి ఫాతిమా మరియు తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్ర బాబు (డైమండ్ బాబు) మరియు నిమ్మకాయల రాజా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా నూతన విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వీకరించిన సామ సుబ్బారావు

**–ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.**

గాయత్రి వార్తలు



మార్కాపురం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఆర్. సంజీవ కుమార్, మార్కాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎన్. ఏలియా, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు మందా బాలరాజు.గ్రేడ్--×× హెచ్ఎం.మీర్జిపేట ప్రధానోపాధ్యాయులు కే. ప్రవీణ్ కుమార్, దుపాడు గ్రేడ్--×× హెచ్ఎం కొండేపోగు డానియల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఏపీటీఎఫ్ సంపూర్ణ సహకారం అందిస్తుందని డీఈఓకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా ప్రమాణాల అభివృద్ధి దిశగా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.అలాగే మార్కాపురం జిల్లాకు నూతనంగా డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన సామ సుబ్బారావుకు ఏపీటీఎఫ్ తరపున హృదయపూర్వక స్వాగతం తెలిపారు.

## కాట్రావులపల్లి లో కిషోరి వికాసం వేసవి శిక్షణా తరగతులు నిర్వహించిన

**– ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ**

గాయత్రి వార్తలు



జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ సచివాలయంలో కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో 45 మంది కిశోర బాలికలు మరియు బాలురు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ పూర్ణిమ పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం 2012, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస నుండి మహిళల రక్షణ చట్టం 2005, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, మంచి స్పర్శ చెడు స్పర్శ అంశాలపై వివరించారు. కిశోర బాలబాలికల భద్రత, హక్కులు, చట్టాలపై చైతన్యం కల్పించడమే కిషోరి వికాసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సిడిపిఓ పూర్ణిమ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ శ్రీనివాస్, సూపర్వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి దుర్గ, మహిళా పోలీసులు ప్రియాంక, అహమద్ ఉన్నిశ, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ భవాని, విఒఎలు కాంతమ్మ, వీర గౌరీ, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## క్రోసూరు ఎస్టీ కాలనీలో వైద్య శిబిరం



గాయత్రి వార్తలు

పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు క్రోసూరు లోని ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం క్రోసూర్ పిహెచ్సి వైద్యాధికారులు రవికుమార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మే 19 నుంచి 24 వరకు వారం రోజులు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సందర్భంగా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి మరియు వైద్య శిబిరం ఎస్టీ కాలనీలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు వడ గాల్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమంతంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో అవసరమైతే తప్ప బయటకి వెళ్ళకపోవడం మంచిదని సూచించారు తప్పనిసరి అయ్యి బయటకు వెళితే గొడుగు టోపీ తలపాగా వంటివి ధరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి పురస్కరించుకొని యలవర్రు లో కంటి వైద్య శిబిరం

**– 65 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు**

గాయత్రి వార్తలు

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని యలవర్రు గ్రామంలో మంగళవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి పురస్కరించుకొని గ్రామ సచివాలయంలో చెరుకుపల్లి మండల పరిధిలోని గూడవల్లి గ్రామాల్లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.తొలుత గ్రామంలోని పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు,టి. కృష్ణమోహన్,వేమూరు సిపిఎం కార్యదర్శి బి.అగస్టీన్ లు పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం వైద్య శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణమోహన్ మాట్లాడుతూ అలనాడు అన్ని పార్టీలతో మమేకమైన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని,గతంలో యలవర్రు గ్రామంలో మల్లంపాటి రంగారావు సహకారంతో పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,అలా చేయడం వల్ల ఈరోజు ఆయనను స్మరించుకొని



ఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆనంద దాయకమన్నారు.ప్రజలతో మమేకమై,ప్రజా సమస్యలపై పోరాటం చేసి పరిష్కారం చేయటమే కమ్యూనిస్టు పార్టీ ఉద్దేశ్యం అన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో పని చేసిన వ్యక్తి చిరస్మరణీయులన్నారు. మాజీ ఎంపీపీ మైనేని రత్న ప్రసాద్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాలు వేమూరు నియోజకవర్గ పరిధిలో పల్లికోన, యలవర్రు గ్రామాల్లో మాత్రమె ఉన్నాయని గుర్తు చేశారు.కుల మతాలకతీతంగా అందరూ సమానులే అన్న సిద్ధాంతంతో నడిచిన వ్యక్తి సుందరయ్య అని తెలిపారు.ఎమ్మెల్యే అయినా ఎంపీ అయినా ఆడంబరాలకు పోకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాన్య వ్యక్తి గా జీవనం చేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎన్నో పోరాటాలు చేశారన్నారు.యలవర్రు గ్రామం కమ్యూనిస్టు పార్టీకి అభివృద్ధి చెందిన గ్రామం అన్నారు. కమ్యూనిస్టులు అధికారం కోసం కాదు,ప్రజల కోసం పోరాటాలు చేసిన వ్యక్తులన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 65 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 20 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు.45 మందికి కళ్ళజోళ్ళు అవసరమని నిర్ధారించారు.కంటి శుక్లాలు ఉన్న వారిని గూడవల్లి లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వద్దకు తీసుకువెళ్లి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు అందజేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి,బి.అగస్టీన్,డి.ధనలక్ష్మి, మల్లెంపాటి సాంబశివరావు,గరికపాటి మేషక్ కుమార్,ఎం.వెంకటేశ్వరరావు, ఎల్వి ప్రసాద్ సిబ్బంది,సరళ, పవన్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# డి బి ఆర్సి ఆధ్వర్యంలో రైతులకు ఈ ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం

గాయత్రి వార్తలు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి. నిర్మల ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మండల పరిధిలోని తిక్కి రెడ్డి పాలెం గ్రామము నందు ఈరోజు మంగళవారం “ ధాత్రి మాత బచ్చావో అభియాన్”కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రత్తిపాడు మండలం రైతులకి ఈ ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించడము. మరియు తగిన మొతాదు వాడడము, తెలియచేయడం జరిగింది. కార్యక్రమము లో ప్రధానంగా పి ఎం డి ఎస్ గురించి చెప్పటం జరిగింది. దీనివలన భూమిలో పోషకాలు పెరుగుతాయని ,ప్రధాన పంటకి మేలు జరుగుతుందని, తక్కువ ఖర్చులో పంటలు పండించుకోవచ్చని, పెట్టుబడిని తగ్గించుకోవచ్చని చెప్పడం జరిగింది. అలాగే పిఎండిఎస్ విత్తనాలు” అనే పదానికి



ప్రాంతానికొక అర్థం ఉండొచ్చు. ప్రకృతి వ్యవసాయంలో ఇది సాధారణంగా మిశ్రమ హరిత ఎరువు/కవర్ క్రాప్ విత్తనాల మిశ్రమాన్ని సూచించే అవకాశం ఉంది. మీరు ఏ విత్తనాల మిశ్రమాన్ని ఉద్దేశిస్తున్నారో చెప్పితే మరింత ఖచ్చితంగా వివరించగలను. అయితే ప్రకృతి వ్యవసాయంలో మిశ్రమ విత్తనాలను నేలలో చల్లడం వల్ల సాధారణంగా వచ్చే ప్రయోజనాలు ఇవి:

నేలలో సేంద్రీయ కార్బన్ పెరుగుతుంది నేల మెత్తగా మారి గాలి, నీటి ప్రసరణ మెరుగవుతుంది సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి నేల జీవశక్తి పెరుగుతుంది కలుపు మొక్కల పెరుగుదల తగ్గుతుంది నేల తేమ ఎక్కువకాలం నిల్వ ఉంటుంది నత్రజని వంటి పోషకాలు సహజంగా అందుతాయి మట్టి ఎరోషన్ తగ్గుతుంది ప్రధాన పంట దిగుబడి, నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుంది రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది పురుగు, వ్యాధి ఒత్తిడి కొంతవరకు తగ్గుతుందితరువాత బడిబాట ప్రోగ్రామ్ గురించి కమ్యూనిటీ మెంబెర్స్ కి అవగాహన కల్పించడము జరిగింది.ఈ కార్యక్రమానికి మిర్చి యార్డ్ డైరెక్టర్ దక్కుమళ్ళ భాగ్య రావు , వి ఏ ఏ యామిని మాస్టర్ ట్రైనర్ వరప్రసాద్, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ సుబ్బారావు , రైతులు హాజరు కావడం జరిగింది.

# దళిత నాయకుడి పై దాడి చేసిన పారంశెట్టిని అరెస్టు చేయాలి

**– దళిత నాయకులు ,మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్**

గాయత్రి వార్తలు

టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పర్యటన భాగంగా బూరుగుపూడిలో దళిత నాయకుడు మురా సత్తిబాబు ప్రసారం చేస్తుండగా ఓర్వలేని పారం శెట్టి సూర్యచంద్ర కక్షపూరితంగా దాడి చేశాడని, చెప్పుతో కొట్టి, కులం పేరుతో బహిరంగంగా దూషించాడని అందుకు పారంశెట్టిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని దళిత నాయకులు, గోకవరం మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక టిడిపి కార్యాలయం నందు భరత్ మీడియా సమావేశం నిర్వహించి, పారం శెట్టి ఆగడాలను ఎండగట్టారు. అగ్రకుల అహంకారానికి ఇది పరాకాష్టని, రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని భరత్ అన్నారు. మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం అయితే జగ్గంపేట సస్యశ్యామలంగా మారుతుందని , అందుకునే పారం శెట్టి ఓర్వలేక టిడిపిని, స్థానిక ఎమ్మెల్యేను అగౌరవపరిచే విధంగా ప్రవర్తించడం జరిగిందన్నారు. నిందితుడు పారంశెట్టి సూర్యచంద్రను 24 గంటల్లో అరెస్టు చేయాలని,బాధితుడికి రక్షణ మురా సత్తిబాబుకు పోలీసు రక్షణ కల్పించి, చట్ట ప్రకారం నష్టపరిహారం అందేలా చూడాలని భరత్ డిమాండ్ చేశారు. 48 గంటల్లో నిందితుడిని అరెస్టు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు రోడ్లపైకి వస్తాయని భరత్



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ పిట్ట అరుణ్ కుమార్, పల్ల నరేష్, గునిపే భీమరాజు, జక్కల చిన్ని, చీకట్ల శ్రీను,మోటపర్తి ఆనంద్,ఆకాశపు కిరణ్, కొల్లపు చంటి, గునిపే భాను, కడుగుల వెంకటరమణ, ఉల్లి బంగారయ్య,నరిసెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పేలిన ఏసీ!

గాయత్రి వార్తలు

వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఏసీ పేలిన ఘటన కలకలం రేపింది. ఆసుపత్రిలోని ఒక గదిలో ఏర్పాటు చేసిన ఎయిర్ కండిషనర్ అకస్మాత్తుగా భారీ శబ్దంతో పేలినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన సమయంలో అక్కడ ఉన్న సిబ్బంది, రోగులు భయాందోళనకు గురయ్యారు. ఏసీ పేలుడు కారణంగా గదిలో స్వల్పంగా పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఏసీ పేలడానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.




# కాఫీకప్పులో తుఫాన్

## కురుప్పులో విజయ్ అంటూ..ప్రచారం

సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో వీరభద్రుడుగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మూవీ 'లియో' చిత్రానికి సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. 'కరుప్పు'లో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ పెడుతున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ పెడుతున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) క్యారెక్టరేనని ఊహించుకుంటున్నారు. పైగా ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్.. 'నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను' అనడం.. అక్కడ కాఫీ పెడుతోన్న వ్యక్తిని వెనక నుంచి మాత్రమే చూపించడంతో అందరూ విజయ్ అతిథి పాత్రలో నటించారా! అని మాట్లాడుకుంటున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ 'లియో'లోనూ కాఫీషాప్ సీన్‌లో నటించారు. ఈ సన్నివేశంపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ పెడుతున్నారు. 'ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లింది' అని ఒకరు అనగా.. కరుప్పు' సినిమాలో ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ స్టైల్ చూస్తుంటే కచ్చితంగా అది 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్జే బాలాజీ నిజంగానే గట్టి ప్లాన్ చేశారు అని మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.

# వచ్చే ఏడాది శక్తిశాలిని?


మడాక్ హారర్ కామెడీ యూనివర్స్ ఫ్రాంచైజీ భాగంలో రాబోతున్న తదుపరి చిత్రం 'శక్తి శాలిని'. 'సైయారా' సినిమా విజయంతో బాలీవుడ్‌లో మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కథానాయిక అనీత్ పడ్డా ఇందులో ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని వచ్చే ఏడాది జనవరిలో థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రణాళిక చేస్తోందట చిత్రబృందం. ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ ముంగింపు దశలో ఉందని.. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనుందని తెలిసింది. అనీత్ పడ్డా ఈ చిత్రంలో ద్విపాత్రాభినయంలో కనిపించనుందని సమాచారం. మంచి, చెడుల మధ్య జరిగే శాశ్వత పోరాటం చుట్టూ ఈ చిత్రం తిరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ ఫ్రాంచైజీని మునుపటి కంటే గాఢమైన కథాంశంతో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారట.



# పెద్దికి సెన్సార్ క్లీయరెన్స్

## 3గంటల రన్ టైమ్ అంటూ ప్రచారం


రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు




3 గంటల 9 నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టిపడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను కదిలించే స్థాయిలో ఉంటాయని కూడా సమాచారం.

# కేన్స్‌లో అదితి మెరుపులు

ఫ్యాషన్, సినీరంగంలో ఎంతో ప్రతిష్మాత్మకంగా భావించే కేన్స్ చిత్రోత్సవాలు సినీతారల సందడిల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు భారతీయ నాయికలు ఈ వేడుకలో తళుక్కున మెరిసి ఆకట్టుకున్నారు. ఇందులో భాగంగానే తాజాగా కథానాయిక అదితీ రావ్ హైదరీ కేన్స్ వేడుకలో అడుగుపెట్టింది. గౌను ధరించి రెడ్‌కార్పెట్‌పై హొయలొలికించి.. సినీప్రియుల దృష్టిని ఆకర్షించింది అదితి. ఈ నేపథ్యంలోనే 'మేము దీనికి పూర్తిగా అర్హులం. కేన్స్ స్టేట్ ఆఫ్ మైండ్' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుందామె. ఇక సినిమాల విషయానికొస్తే.. 'ఓ సాథి రే', 'పరివారిక్ మనురంజన్' లాంటి చిత్రాలతో బిజీగా ఉంది అదితి.



### కొరటాల, బాలయ్య కాంబో

# ఆసక్తికర అప్‌డేట్లతో చిత్రసీమలో హాట్ టాపిక్



టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నటసింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. దేవర తర్వాత కొరటాల తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో కథ విషయంలో ఆయన చాలా సమయం తీసుకుని కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక నిర్మాణ బాధ్యతలను నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. బాలయ్య ఇప్పటికే వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉండగా, కొరటాల శివతో మొదటిసారి జతకట్టడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మాస్ ఎలిమెంట్స్, ఎమోషన్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్ కలిస్తే ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకున్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్-పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల-తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవశాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.